మెర్క్యురియల్ రైజ్ ఆఫ్ తెలంగాణ అద్భుతం

- కాఫీటేబుల్ పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం కేసీఆర్
- పాల్గొన్న స్పీకర్ పోచారం, మంత్రులు హరీశ్‌రావు, గంగుల, వేముల

తెలంగాణ సాధించిన విజయాలతో రూపొందించిన కాఫీటేబుల్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు హరీశ్‌రావు, వేముల, గంగుల, సీఎస్ శాంతికుమారి



సీఎం కేసీఆర్‌ను కలిసిన సీఎస్, ఐఅండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ కోరెం అశోక్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు ముషారఫ్ అలీ, దాసరి హరిచందన

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబిస్తూ రూపొందించిన 'మెర్క్యురియల్ రైజ్ ఆఫ్ తెలంగాణ' పుస్తకం బాగున్నదని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రశంసించారు. తొమ్మిదేండ్లలో తెలంగాణ సాధించిన విజయాలు, జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వం రూపొందించిన ఈ కాఫీ టేబుల్ పుస్తకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం సచివాలయంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, మర్రి జనార్దన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు సోమేశ్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలుగు, ఇంగ్లిషు భాషల్లో తీసుకొచ్చిన ఈ పుస్తకం చాలా బాగున్నదని, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాన్ని చక్కగా వివరించారని ప్రశంసించారు. దీనిని అందరికీ అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతితోపాటు దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు సభ్యులు, సుప్రీంకోర్టు, అన్ని రాష్ట్రాల హైకోర్టు జడ్జీలు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, అన్నిదేశాల రాయబారులు, రాష్ట్రంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థల అధిపతులు, పారిశ్రామికవేత్తలు, ఐటీ కంపెనీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, యూనివర్సిటీల వైస్‌చాన్సలర్లు, రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల చైర్మన్లు, జడ్పీ, డీసీసీబీ, డీసీఎంఎస్, చైర్మన్లు, రాష్ట్రంలోని సర్పంచులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు అందజేయాలని సూచించారు. దేశంలోని అన్ని ప్రధాన విమానాశ్రయాల్లో కూడా కాఫీటేబుల్ పుస్తకం ఉండేలా చూడాలని చెప్పారు. పుస్తకాన్ని రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి అభినందించారు. పుస్తకంతోపాటు ఫిలిగ్రీ ఆర్ట్‌తో రూపొందించిన పెన్ను, బిద్రీఆర్ట్‌తో తయారుచేసిన గడియారాన్ని కూడా బహూకరిస్తామని సీఎస్ శాంతికుమారి తెలిపారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ కోరెం అశోక్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు ముషారఫ్ అలీ, దాసరి హరిచందన తదితరులు పాల్గొన్నారు.

- సీతాఫల గింజలతో చిన్నారి దశాబ్ది పండుగ

దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ప్రకృతి ప్రకాశ్ కూతురు, ప్రకృతి ప్రేమికురాలు చిన్నారి బ్లెస్సీ తాను సేకరించిన లక్షా పదివేల సీతాఫల్ గింజలతో సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపింది. హరితోత్సవం సందర్భంగా సోమవారం తన ఇంటి వద్ద 'బంగారు తెలంగాణ-దశాబ్ది పండుగ' అంటూ అక్షర ఆకృతిలో గింజలను పేర్చి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపింది.
– కోనరావుపేట

పుడమితల్లికి ఆభరణం హరితహారం

- ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): పుడమి తల్లికి వెలకట్టలేని ఆభరణం హరితహారం అని ఐటీశాఖ మంత్రి కే తారక రామారావు పేర్కొన్నారు. దశాబ్దాలపాటు ధ్వంసమైన పర్యావరణానికి వరం హరితహారం అన్నారు. తెలంగాణ హరితహారం మహోద్యమంలా సాగుతున్నదని తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఆహ్లాదకర వాతావరణంలో హరితోత్సవం కొనసాగింది. ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. హరితోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. సీఎం కేసీఆర్, హరితహారం పార్కుల ఛాయాచిత్రాలను జత చేసి తన స్పందనను తెలియజేశారు.

దశాబ్దాల పాటు ధ్వంసమైన పర్యావరణానికి వరం
మహోద్యమంలా సాగుతున్న తెలంగాణ హరితహారం
230 కోట్ల మొక్కలు నాటాలన్న సమున్నత సంకల్పం
ప్రపంచ చరిత్రలోనే ఇది మూడో అతిపెద్ద మానవ ప్రయత్నం
33 శాతం గ్రీన్ కవర్ ఆశయం.. పుడమితల్లికి వెల కట్టలేని ఆభరణం.

తెలంగాణలో గ్రీన్‌కవర్ 7.7% వృద్ధి

- సీఎం కేసీఆర్ దూరదృష్టితోనే సాధ్యం: మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): ప్రపంచంలోనే అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందుతున్న అరుదైన ప్రదేశాల్లో తెలంగాణ ఒకటని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో చక్కని గ్రీన్ కవర్ ఉన్నదని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవాన్ని ఉద్దేశించి మంత్రి ట్వీట్ చేశారు. హరితహారం అద్భుత ఫలితాలతో 7.7 శాతం వృద్ధి సాధించామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టి వల్ల ఇది సాధ్యం అయ్యిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 14,864 నర్సరీలు, 19,472 పల్లె ప్రకృతి వనాలు అభివృద్ధి చేశామని వెల్లడించారు. 13.44 లక్షల ఎకరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 273 కోట్ల మొక్కలు నాటించామని పేర్కొన్నారు. కేసీఆర్ వంటి నిజమైన పర్యావరణవేత్తకు మాత్రమే ఇది సాధ్యమవుతుందని కొనియాడారు. నేడు తెలంగాణ ఏం చేస్తుందో రేపు దేశం అదే అనుసరిస్తుందని చెప్పారు.

దేశానికి దిక్సూచిగా హరితహారం

- హరితహారం కార్యక్రమంతో మన అడవులకు పూర్వ వైభవం
- తెలంగాణవ్యాప్తంగా పరిఢవిల్లుతున్న పచ్చదనం
- రవీంద్రభారతిలో కన్నులపండువగా హరితోత్సవం
- పాల్గొన్న మంత్రులు అల్లోల, మహమూద్ అలీ



సోమవారం రవీంద్రభారతిలో హరితహారం ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న మంత్రులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మహమూద్ అలీ, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్, పీసీసీఎఫ్ డోబ్రియాల్ తదితరులు

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమం దేశానికి దిక్సూచిగా నిలిచిందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చెప్పారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం పచ్చదనానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమానికి హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి అల్లోల హాజరయ్యారు. ఈ సందర్భంగా హరితహారంపై రూపొందించిన లఘుచిత్రం, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. హరితహారం ద్వారా సాధించిన ఫలితాలు, ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. అడవుల పరిరక్షణకు విశేష కృషిచేసిన అటవీ అధికారులు, సిబ్బంది, పలు గ్రామ పంచాయతీల సర్పంచులు, గ్రామ కార్యదర్శులను సత్కరించి, అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తున్నదని చెప్పారు. తొమ్మిదేండ్లలోనే హరితహారం కింద రాష్ట్రవ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటామని, నిర్వహణ కోసం ఇప్పటిదాకా రూ. 10,822 కోట్లు ఖర్చుచేశామని వెల్లడించారు. హరితహారంతో మన రాష్ట్ర అడవులకు పూర్వ వైభవం వచ్చిందని తెలిపారు. తెలంగాణవ్యాప్తంగా పచ్చదనం పరిఢవిల్లుతున్నదని పేర్కొన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్, అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్, హెచ్‌ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, పీసీసీఎఫ్ (సామాజిక అడవులు) లోకేశ్ జైస్వాల్, అట వీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, అటవీశాఖ, పంచాయతీరాజ్, టీఎస్ఐఐసీ, హెచ్ ఎండీఏ, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి బడుల్లో రాగిజావ

- 5వేల రీడింగ్ కార్నర్ల ప్రారంభం
- పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ
- దశాబ్ది ఉత్సవాల్లో నేడు విద్యాదినోత్సవం

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం నేడు విద్యాదినోత్సవం నిర్వహించనున్నది. ఈ సందర్భంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీతోపాటు, బడుల ప్రారంభం, పుస్తకాల పంపిణీ వంటివి చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 25,26,907 విద్యార్థులకు ఉదయం 250 మిల్లీలీటర్ల రాగిజావ అందించే కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తారు. 'మన ఊరు-మన బడి' కార్యక్రమంలో భాగంగా ఆధునికీకరించిన వెయ్యి బడులను ప్రారంభిస్తారు. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు మూడు చొప్పున వర్క్ బుక్స్, 6 నుంచి పదో తరగతి వరకు సబ్జెక్టులకు ఒకటి చొప్పున నోటుపుస్తకాలు పంపిణీ చేస్తారు. రాష్ట్రంలోని 19,800 ప్రాథమిక పాఠశాలలకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తారు. 1,600 పాఠశాలల్లోని 4,800 డిజిటల్ తరగతులను ప్రారంభిస్తారు. 30 లక్షల మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తారు. 5వేల పాఠశాలల్లో రీడింగ్ కార్నర్లను ప్రారంభిస్తారు.

రాష్ట్రంలోని గురుకులాలు - గతంతో పోల్చితే

క్యాటగిరి	బాలికలు	బాలురు	ఇంటర్ వరకు	డిగ్రీ	మొత్తం	2014కు ముందున్నవి..
బీసీ	156	154	142	16	310	19
ఎస్సీ	175	93	111	30	268	134
ఎస్టీ	103	79	109	22	183	96
మైనార్టీ	97	107	204	0	204	12
జనరల్	20	17	37	0	37	37
మొత్తం	551	450	603	68	1002	298

విద్యలో సంస్కరణలు ఇలా..

ఈ విద్యా సంవత్సరం నుంచి 9వ తరగతి లోనూ ఇంగ్లిష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రంలోని 475 కేజీబీవీల్లో 245 పాఠశాలలను ఇంటర్‌కు విస్తరించారు. దివ్యాంగ పిల్లల కోసం 467 భవిత కేంద్రాలను నిర్వహిస్తుండగా వారి తల్లిదండ్రులకు రూ. 3,500, బాలికలకు ఏడాదికి రూ. 2 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారు. 12 పాలిటెక్నిక్ కాలేజీలను కొత్తగా మంజూరు చేసిన ప్రభుత్వం 15 కాలేజీలకు సొంత భవనాలు, 22 హాస్టళ్లు నిర్మించింది. విద్యాశాఖలోని 3,997 మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. 2014 తర్వాత కొత్తగా 15 డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసింది. ఇంటర్‌లో డిజిటల్ ఆన్‌స్క్రీన్ మూల్యాంకానాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించింది. కొత్తగా మహిళా వర్సిటీ, హార్టికల్చర్, ఫారెస్ట్, వెటర్నరీ వర్సిటీలను నెలకొల్పింది. గురుకులాల్లో విద్యనభ్యసించిన 930 మంది డాక్టర్లుగా, 1517 మంది ఇంజినీర్లుగా ఎదిగారు. ముస్లిం బాలికల కళాశాల విద్యలో జాతీయస్థాయిలో రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవగా, పాఠశాల విద్యలో మూడోస్థానంలో నిలిచింది.

ఘనంగా హరితోత్సవం

- రాష్ట్రవ్యాప్తంగా 9వ విడత ప్రారంభం
- అసెంబ్లీలో మొక్కలు నాటిన మండలి చైర్మన్ గుత్తా, డిప్యూటీ చైర్మన్
- ఉప్పల్ భగాయత్‌లో ఎంపీ సంతోష్

ఉప్పల్ భగాయత్‌లో మొక్కను నాటుతున్న ఎంపీ సంతోష్, ఎమ్మెల్యే బేతి తదితరులు

న్యూస్ నెట్‌వర్క్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా హరితోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని మొ క్కలు నాటారు. అసెంబ్లీ ప్రాంగణంలో మం డలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, అసెంబ్లీ కార్యదర్శి వీ నరసింహాచార్యులుతో కలిసి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మొక్కలు నాటారు. హైదరాబాద్ ఈస్ట్ మారేడుపల్లిలోని నెహ్రూ పార్కు లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మొక్క లు నాటారు. అనంతరం పద్మారావునగర్‌లోని చిదానందం కాలనీలో నూతనంగా నిర్మించిన తెలంగాణ దశాబ్ది పార్కును, వెంకట్‌రావునగర్ పార్క్‌లను ప్రారంభించారు. కరీంనగర్‌లోని హౌసింగ్‌బోర్డ్ కాలనీతోపాటు పద్మానగర్‌లో మేయర్ సునీల్‌రావుతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ మొక్కలు నాటారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మొక్కను నాటారు. తెలంగాణ పుడ్స్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో సోమవారం టీఎస్‌పుడ్స్ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్ మొక్కలు నాటారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో సండ్ర వెంకటవీరయ్య మొక్కలు నాటారు.

పచ్చదనంపై ప్రజల్లో చైతన్యం పెరిగింది: ఎంపీ సంతోష్

గ్రీన్ ఇండియా చాలెంజ్‌తో ప్రజల్లో పచ్చదనంపై చైతన్యం పెరిగిందని రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ చెప్పారు. తెలంగాణ రాష్ట్రం హరితహారంస్ఫూర్తితో పచ్చదనంతో నిండిపోయిందని తెలిపారు. హరిత దినోత్సవం సందర్భంగా ఉప్పల్ భగాయత్‌లో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితో కలిసి ఆయన మొక్కలు నాటారు. తెలంగాణవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన పెరిగిందని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం, సంరక్షించడం చేస్తున్నారని ఎంపీ సంతోష్ చెప్పారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన హరితహారంతో ప్రతి ప్రాంతం హరితమయంగా మారిపోయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు కిశోర్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, రాఘవ, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, స్వర్ణరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాడు పెద్దబడి.. నేడు కొత్తబడి

- ఎల్లారెడ్డిపేట మాడల్ స్కూల్ రెడీ
- రూ. 8.5 కోట్లతో సకల సౌకర్యాలు
- నేడు ప్రారంభించనున్న కేటీఆర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోని ఆధునిక పాఠశాలల సముదాయం

రాజన్న సిరిసిల్ల, జూన్ 19 (నమస్తే తెలంగాణ)/ఎల్లారెడ్డిపేట: సకల వసతులతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సర్కారు బడి ముస్తాబైంది. రూ.8.5 కోట్లతో నిర్మించిన ఈ పాఠశాలల సముదాయాన్ని మంగళవారం ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. గతంలో ఇదే స్థలంలో ఉన్న నిజాం కాలం నాటి భవనంలో పరిసర మండలాలు, జిల్లాలోని మారుమూల పల్లె వాసులు విద్యనభ్యసించేవారు. అందరు ముద్దుగా పిలుచుకునే పెద్దబడి పదేండ్ల క్రితం నుంచి శిథిలావస్థకు చేరుకోవడంతో రెండేండ్ల క్రితం కూల్చివేసి సకల సౌకర్యాలతో కొత్త బడి నిర్మిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఆ మేరకు మెగా ఇంజినీరింగ్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.8.5 కోట్లతో భవన నిర్మాణానికి ముందుకు రాగా గతేడాది ఏప్రిల్ 23న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. కేవలం 14 నెలల్లోనే పెద్దబడి నూతన సొబగులద్దుకున్నది. కంప్యూటర్‌ల్యాబ్, సైన్స్‌ల్యాబ్, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, మాడల్ డైనింగ్‌హాల్, టాయిలెట్లు, ఆధునిక క్రీడా ప్రాంగణం, సకల వసతులతో ఆధునిక పాఠశాలల సముదాయాన్ని పూర్తి చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు.

నేడు సిరిసిల్ల జిల్లాకు మంత్రి కేటీఆర్

ఐటీ మంత్రి కేటీఆర్ మం గళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్నారు. 11 గంటలకు ఎల్లారెడ్డిపేట మండలానికి చేరుకుంటారు. 'మన ఊరు-మనబడి'లో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారు. అనంతరం సిరిసిల్లలోని పద్మనాయక కల్యాణ మండపంలో వెయ్యి మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, పరికరాలను పంపిణీ చేస్తారు. తర్వాత రాజీవ్‌నగర్ రోడ్డులోని మినీ స్టేడియంలో వాలీబాల్ అకాడమీని ప్రారంభిస్తారు.

ఉపా కేసు ఎత్తివేత అభినందనీయం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): ప్రొఫెసర్ హరగోపాల్‌పై ఉపా కేసు ఎత్తివేయడం అభినందనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం సీఎం కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్య తదితరులపై ఉన్న ఉపా కేసులు ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. వారంతా ప్రజా జీవితంలో ఉంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటంలో క్రియాశీలకంగా పని చేశారని, అందుకే వారిపై కూడా కేసులు ఎత్తివేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కోరారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

తెలంగాణ ప్రభుత్వం
మైనారిటీల సంక్షేమ శాఖ, తెలంగాణ స్టేట్ మైనారిటీస్ స్టడీ సర్కిల్ & కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్
3వ అంతస్తు, జామియా నిజామియా కాంప్లెక్స్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500 001.

ప్రకటన

UPSC సివిల్ సర్వీసులు ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ ఉచిత కోచింగ్ - 2024 (సివిల్ సర్వీసులు) కొరకు (100) మైనారిటీల అభ్యర్థుల కొరకు ఉచిత కోచింగ్

Rc. No. 777/TSMSC & CCC/Civil Services/CSAT-2024/2023-24, తేది: 15-06-2023

మైనారిటీల సంక్షేమ శాఖ నియంత్రణ పరిధిలో పనిచేస్తున్న తెలంగాణ స్టేట్ మైనారిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్, (100) మైనారిటీ విద్యార్థుల కొరకు 2023-24 విద్యా సంవత్సర కాలంలో UPSC సివిల్ సర్వీసులు - 2024 కొరకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తోంది. **అనుసరించు రిజర్వేషన్ నియమాలు: మహిళా అభ్యర్థులకు సీట్లలో 33.33% మరియు దివ్యాంగులైన విద్యార్థులకు 05% ఉంటాయి.**

ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాల స్వీకరణ : 26-06-2023 నుండి. దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేది: 13-07-2023. స్క్రీనింగ్ టెస్ట్: 23-07-2023 (ఆదివారం) సమయం: ఉ. 10.00 గం.నుండి మ. 12.00 గం.వరకు నిర్వహించబడును.

తెలంగాణ స్టేట్ మైనారిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్‌లో మొదటిసారి ప్రవేశం పొందాలనుకునే మైనారిటీ అభ్యర్థులు అందరూ స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావలెను మరియు ప్రవేశం మెరిట్‌పై ఆధారపడి ఉంటుంది. తల్లిదండ్రులు/సంరక్షకుల వార్షిక ఆదాయం సంవత్సరానికి రూ. 2.00 లక్షలకు మించరాదు.

UPSC (CSAT-2024) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రవేశం కొరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మైనారిటీ కమ్యూనిటీస్ (అనగా ముస్లిం, క్రిస్టియన్, సిఖ్, జైన్, బుద్దిస్ట్ & పార్సి)లో ఎవరైనా **జనరల్/ప్రొఫెషనల్ డిగ్రీ** అభ్యర్థుల నుండి వెబ్‌సైట్: **www.cet.cgg.gov.in/tmreis**పై ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

అన్ని జిల్లాలలోని హెడ్ క్వార్టర్స్‌లోగల తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాలల వద్ద స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించబడుతుంది. సవివరమైన ప్రకటన వెబ్‌సైట్: **www.cet.cgg.gov.in/tmreis**లో లభిస్తాయి. మరియు తదుపరి వివరాల కొరకు అన్ని పనిరోజులలో ఉ॥ 10.30 గం. నుండి సా॥ 5.00 గం. వరకు సంప్రదించండి: **040-23236112** మరియు ఇ-మెయిల్:**directormsccctelangana@gmail.com**

DIPR RO.No. 3375-PP/CL/ADVT/1/2023-24, Dt: 19-06-2023 సం/- డైరెక్టర్, TSMSC & CCC